## విజయవంతంగా పల్స్‌పోలియో



**పొదలకూరు మార్చి 3 ప్రభాతవార్త :** జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా మండలంలో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా జరిగింది. 5 సంవత్సరాల 7706 మంది పిల్లలకు గాను 7360 మందికి పల్స్ పోలియో చుక్కలు వేయడం జరిగింది. మండల పరిధిలోని తాడిపత్రి గ్రామంలో జరుగుతున్న పల్స్ పోలియో చుక్కలు కార్యక్రమాన్ని వైద్యాధికారి డాక్టర్ నరసింహారావు తనీకి చేశారు. పొదలకూరు పంచాయితీ బస్టాండ్‌లో 218 మంది పిల్లలకు మొబైల్ బూత్ అనగా తోటలలో, ఇటుక బట్టీలలో ఉన్న 28 మంది పిల్లలకు గాను మొత్తం 7 వేల606 మంది పిల్లలకు 98.70 శాతం పోలియో చుక్కలు వేయడం జరిగిందని మండల వైద్యఆరోగ్యశాఖ తెలిపింది. మరో వంద మంది పిల్లలకు సోమవారం, మంగళవారం రోజులలలో ఇంటింటికి వెళ్లి పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని మహ్మదాపురం వైద్యాధికారి నరసింహారావు తెలిపారు.

## దాబా హోటల్లో అక్రమ మద్యం

**ఉలవపాడు, మార్చి 3, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉలవపాడులోని జాతీయ రహదారి పక్కనే గల ఒక దాబా హోటల్లో బారులు తలపించే మద్యం సిట్టింగ్ ఉంది. పోలీసు స్టేషన్‌కు కూత వేటు దూరంలోనే ఈ దాబా హోటల్లో మద్యం తాగుతున్నారు. అయినా పలు శాఖల అధికారులు మాకు ఎందుకులే అని వెళ్ళిపోతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఎప్పుడైనా సరే మందుబాబులు ఈ దాబా హోటల్లోకి వెళ్లి ప్రశాంతంగా మందుబాబులు మద్యం తాగుతున్నారు. అయితే ఇక్కడ ఇతర రాష్ట్రాల మద్యం దొరుకుతుందని ప్రజల్లో ప్రచారం జరుగుతుంది. ఎక్సైజ్ శాఖ వారు వారి జాడే తెలియడం లేదు. దీంతో పాటు ఉలవపాడు మండలంలో ప్రతి వీధిలో బెల్టు షాపులలో మద్యం ఏరులై పారుతున్న స్థానిక పోలీసులు కాని ఎక్సేంజ్ శాఖ వారు కానీ అటువైపు చూడటం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఉలవపాడులోని పీవీ రావుబొమ్మ సెంటర్లో తెల్లవారుజామున 4గంటల నుంచే మద్యం అమ్మకాలు జరుగుతున్నాయి. అలాగే ప్రభుత్వ ఆసుపత్రి రోడ్లో కూడా ఒక బంకులో మద్యం స్వేచ్ఛగా దొరుకుతుంది. అలాగే వినాయకుడి గుడి సెంటర్, దర్గా సెంటర్లో రాత్రి వేళలో తెల్లవారుజామున అక్రమ మద్యం స్వేచ్ఛగా అమ్ముతున్నారు. జాతీయ రహదారిపై కూడా లారీ డ్రైవర్లకు మద్యం అమ్ముతున్నారు. మద్యం తాగిన డ్రైవర్లు వారి వాహనాలు ప్రమాదాలకు గురైన సంఘటనలు చాలా ఉన్నాయి. దీంతో పాటు హైస్కూల్ సమీపంలో మద్యంతోపాటు గంజాయి అమ్మకాలు కూడా జోరుగా సాగుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇకనైనా పోలీసు, ఎక్సైజ్ శాఖ వారు వీటిని అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## విజయవంతంగా పల్స్ పోలియో కార్యక్రమం



**ఉలవపాడు, మార్చి3, ప్రభాతవార్త :** ఉలవపాడు మండలంలోని అన్ని గ్రామాల్లో పల్స్ పోలియో కార్యక్రమాన్ని మండల వైద్యా ధికారులు విజయవంతంగా నిర్వహించారు. ఇందులో భాగంగా మండల కేంద్రంలో ఎంపీటీసీ ఫజల్ పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 0-5 సంవత్సరాల వయస్సు గల బాల బాలికలకు తల్లిదండ్రులు ఖచ్చితంగా పోలియో చుక్కలను వేయించాలని, అంగవైకల్యం రాకుండా చూడాలని, పోలియో రహిత గ్రామాలుగా చేసేందుకు భాగస్వాములు కావాలని కోరారు. కరేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 3319 మంది పిల్లలకు గాను 3216 మంది పోలియో చుక్కలు వేయడం జరిగిందని 97శాతం పోలియో చుక్కలు కార్యక్రమం జరిగిందని కరేడ ఉవైద్యాధికారి డాక్టర్ కే.శ్రీనివాసరావు, డాక్టర్ రత్నజ్యోతి తెలిపారు. ఎవరైనా పిల్లలకు పోలియో చుక్కలు వేపించుకోని పిల్లల కొరకు సోమవారం వారి ఇంటి వద్దకే వచ్చి పోలియో చుక్కలు వేస్తారని డాక్టర్ కే.శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్తాఫ్, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## సీతారామపురంలో 98.7 శాతం పల్స్‌పోలియో



**సీతారామపురం మార్చి 3 ప్రభాత వార్త:**నేషనల్ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం సీతారామపురం మండలంలోని పోలియా బూతుల నందు టార్గెట్ 1979 మంది పిల్లలకు గాను 1954 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరిగిందని మెడికల్ ఆఫీసర్ ఏ.స్వప్న తెలిపారు. మండలం మొత్తం మీద 98.7 శాతం పోలియో చుక్కలు వేయడం జరిగిందని అన్నారు. ఇందుకు గాను 38 పోలియో బూత్‌లు గ్రామాల నందు, ఒకబూత్ బస్టాండ్ సెంటర్ నందు ,ఒక బూత్ మొబైల్ కింద ఉపయోగిం చడం జరిగిందని అన్నారు. నేడు, రేపు ఇంటింటికి మార్కకింగ్ చేస్తు మిస్సింగ్ పిల్లలకు చుక్కలు వేసి వందశాతం పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. డాక్టర్ ఎం.భవ్యశ్రీ, ఎంపిహెచ్ఇఒ ఎస్కె అబ్దుల్ మజీద్, ఎంపిహెచ్ఎన్ రియాజ్, ఆరోగ్య కేంద్ర సిబ్బంది, ఉపాధ్యాయులు, ఆశాకార్యకర్తలు, పాల్గొన్నారు.

## ఎల్లో మీడియా దుష్ప్రచారాన్ని తిప్పికొట్టండి - ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి

**మర్రిపాడు, మార్చి3, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రజలందరి సంక్షేమ పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి పై ప్రతిపక్షపార్టీలు, ఎల్లో మీడియా అవాస్తవ ఆరోపణలు, దుష్ప్రచారాలతో బురద చల్లే ప్రయత్నాలు చేస్తున్నారని, వైసిపి సోషల్ మీడియా సభ్యులుగా ఈ ఆరోపణలను సమర్ధవంతంగా తిప్పికొట్టి జగనన్న సంక్షేమాన్ని సోషల్ మీడియా వేదికగా ప్రజలకు తెలియజేయాలన్నారు. బ్రాహ్మణపల్లిలోని మేకపాటి నివాసంలో ఆదివారం ఆత్మకూరు నియోజకవర్గ వైసిపి సోషల్మ ఈడియా మిత్రుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ సోషల్ మీడియా వేదికగా చేసుకొని ప్రనతి ఒఇక్కరూ సామాజిక బాధ్యతగా సమాజంలో జరుగుతున్న మంచి చెడులను ప్రజలకు తెలపాల్సిన బాధ్యత ఉందన్నారు. గ్రామంలో ఉండే వైసిపి సోషల్ మీడియా సభ్యులు రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ప్రచార బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించాలని గ్రామాలకు అవసరైన అభివృద్ధి పనులను తమ దృష్టికి తేవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్న విషయాన్ని గుర్తుంచుకొని పనిచేయాలన్నారు.

## చేజర్ల మండలంలో పల్స్‌పోలియో విజయవంతం



చేజర్ల ఫిబ్రవరి 3 ప్రభాతవార్త చేజర్ల మండలంలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని వైద్యాధికారులు విజయవంతం చేశారు. ఈ సందర్భంగా చేజర్ల పిహెచ్‌సి పరిది లోని అన్ని సచివాలయా లు, అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో ఉన్నటువంటి జిరో నుండి 5 సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరిందని వైద్యాధికారులు తెలిపారు. డాక్టర్ మొహతాబు ఆద్వర్యంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించారు. 1997 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేయాల్సి వుండగా 1937 మందికి పోలియో చుక్కలు వేయడం జరిగిందని, 97 శాతం పల్స్ పోలియో చుక్కలు వేసినట్లు తెలియజేశారు. చిత్తలూరు పిహెచ్‌సి పరిధిలోని డాక్టర్ నవీన్ ఆద్వర్యంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్ని గ్రామాలలో వాడవాడలా పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతంచేశారు. 13వందల 47 మందికి పోలియో చుక్కలు వేయాల్సి ఉండగా 13 వందల 27 మం దికి పోలియో చుక్కలు వేయడం జరిగింది. 98 శాతం చిన్నారులకు పోలియో చుక్కలు వేసినట్లు తెలియ జేశారు. మిగిలిన టువంటి చిన్నారులకు సోమవారం పోలియో చుక్కలు వేయనున్నట్లు తెలి పారు. ఈకార్యక్రమంలో పిహెచ్‌సి సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నలంద విద్యాసంస్థలలో 10వ తరగతి విద్యార్థులకు కౌన్సిలింగ్ అండ్ గైడెన్స్



**కావలి, మార్చి 3 ప్రభాతవార్త :** కావలి పట్టణ గాయత్రినగర్‌లోని నలంద ఇంగ్లీషు మీడియం పాఠశాలలో 10వ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు కౌన్సిలింగ్ అండ్ గైడెన్స్ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మానసిక వైద్యులు, కెరీర్ గైడెన్స్ అండ్ కౌన్సిలర్ డాక్టర్ సురేష్ విద్యార్థులలో దాగివున్న భయాందోళనలపై అవగాహన కల్పించారు. విద్యార్థులకు పరీక్షల పట్ల వుండే సందేహాలను తొలగించి మానసిక స్థైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించారు. పరీక్షా సమయాన్ని ఎలా సద్వినియోగం చేసుకోవాలి, వత్తిడిని ఎలా అధిగమించాలి, పరీక్ష రాసే సమయంలో సహజంగా చేసే పొరపాట్లపై అవగాహన కల్పించారు. మంచి మార్కులు సాధించేందుకు పేపర్ ప్రజంటేషన్ ఎలా చేయాలో వివరించారు. ఈ కార్యక్రమంలో నలంద విద్యాసంస్థల చైర్మన్ యం.డి.మజహార్ మాట్లాడుతూ విద్యార్థులందరూ కష్టపడి చదవాలన్నారు. మంచి మార్కులు సాధించాలన్నారు. తల్లిదండ్రులకు, విద్యాలయానికి మంచిపేరు తేవాలన్నారు. ఉన్నత భవిష్యత్‌ను నిర్మించుకోవాలన్నారు. నలంద పాఠశాల డైరెక్టర్ యం.డి.వసీమ్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్‌కు 10వ తరగతి తొలి మెట్టు అన్నారు. విద్యార్థులందరూ అత్యుత్తమ ప్రతిభను చాటిచెప్పాలన్నారు. గతేడాది ఎం.డి.పరహాన్ 600 మార్కులకు 594 మార్కులతో ఘన విజయాన్ని సాధించాడని తెలిపారు. అదే స్ఫూర్తితో ఈ ఏడాది మార్చిలో జరిగే పబ్లిక్ పరీక్షలలో విద్యార్థులందరూ ఘన విజయం సాధించాలన్నారు. విద్యార్థులు పట్టుదలతో, ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు సిద్ధం కావాలన్నారు. విద్యార్థులకు అవసరమైన అన్ని సదుపాయాలను పాఠశాల యజమాన్యం సమకూరుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నలంద గాయత్రినగర్ ప్రిన్సిపాల్ ఉమ, టాలెంట్ స్కూలు ప్రిన్సిపాల్ మెహర్తాజ్, ఈటెక్నో స్కూలు ప్రిన్సిపాల్ ఫరీదా, కాన్సెప్ట్ ప్రిన్సిపాల్స్ షఫీ, జ్యోస్న, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రతాపన్నను మూడో సారి గెలిపించి మంత్రిని చేసుకుందాం



**కావలి, మార్చి 3 ప్రభాతవార్త :** రానున్న ఎన్నికలలో కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిని మూడో సారి గెలిపించి మంత్రిగా చేసుకుందామని మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు దాసరి శివాజి తెలిపారు. కావలి ఎమ్మెల్యే నివాసంలో దాసరి శివాజి ఆధ్వర్యంలో 200 కుటుంబాలు వైసిపిలో చేరాయి. వారందరికి ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి పార్టీ కండువలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శివాజి మాట్లాడారు. భారతదేశ చరిత్రలో ఎవరు చేయని విధంగా విజయవాడ నడిబొడ్డులో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసిన ఘనత జగనన్నకే దక్కిందన్నారు. ఆయన పార్టీ కండువ కప్పుకోవడం గర్వకారణమన్నారు. అంబేద్కర్ జెండా తప్ప ఎప్పుడు ఏ జెండా కప్పుకోని మేము నేడు వైసిపి జెండా కప్పుకున్నామన్నారు. ప్రతాపన్నకు మాలమహానాడు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందన్నారు. దాసరి శివాజితో పాటు ఆయన సతీమణి అనూరాధ, కుమారుడు విప్లవ్, పరి అశోక్, మాధవ్, శాంతి, సుబ్బారావు, చక్రి, సుమంత్, అభిలాష్, అరుణ్, సోముతో పాటు దాదాపు 200 కుటుంబాల మహిళలు, యువత భారీ ఎత్తున వైసిపిలో చేరినట్లు తెలిపారు. అనంతరం కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీల కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చారన్నారు. అంబేద్కర్ వాసులను గౌరవించాలనే ఉద్దేశంతో దేశంలో ఎక్కడా లేని విధంగా 125 అడుగుల ఎత్తు అంబేద్కర్ విగ్రహాన్ని భావితరాలకు గుర్తుండే విధంగా విజయవాడ నడిబొడ్డులో ఏర్పాటు చేసిన ఘనత మన జగనన్నకే దక్కిందన్నారు. తన మీద వున్న అభిమానంతో దాసరి శివాజి 200 కుటుంబాలతో పార్టీలో చేరడం ఎంతో సంతోషంగా వుందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నేతలు పాల్గొన్నారు.

## పోలియో రహితసమాజం కావాలి- సర్పంచ్ కిష్టయ్య



**వలేటివారిపాలెం మార్చి 3, ప్రభాతవార్త :** పోలియోమహమ్మారిని తుదివరకు నిర్మూలించాలని వలేటివారిపాలెం ఉపసర్పంచ్ గురిజాల క్రిష్ణయ్య అన్నారు. ఇందుకు అధికారులుతోపాటు ప్రజలంతా సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆదివారం వలేటివారిపాలెం గ్రామంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేసి ఈ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలియో నివారణకు ప్రభుత్వ కృషి ప్రశంస నీయమ న్నారు. గత కొన్నేళ్లుగా యుద్ధప్రాతి పదికన పోలియో చుక్కలు వేస్తూ పోలియో నిర్మూలనకు కృషిచేస్తున్నట్లు వివరించారు. ఇందుకు అధికారులకు ప్రశంసనీయులన్నారు. పూర్తిస్థాయిలో దీని నివారణకు శక్తివంచనలేకుండా కృషిచేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల అద క్షుదు పరిటాల వీరాస్వామి, ఏఎన్ఎం రత్నకుమారి, ఆషావర్కర్లు పాల్గొన్నారు.

## మండలంలో 96.72శాతం పల్స్‌పోలియో



**వలేటివారిపాలెం మార్చి 3, ప్రభాతవార :** మండలంలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు .స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలో 3963మంది ఐదేళ్లలోపు పిల్లలు ఉన్నారు. వీరిలో 96.72శాతం పిల్లలకు పోలియో చుక్కలు వేయించారు. మిగిలిన పిల్లలకు సైతం ఇంటింటికి వెళ్లి పోలియో చుక్కలు వేయిస్తామని వైద్యాధికారి శ్రీనివాసరావు తెలిపారు. మండలంలోని 36 నివాసప్రాంతాలకి గల 15 సచివాలయాలలో 36బూత్‌లు ద్వారా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఇందుకోపం వైద్యసిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది, ఆషావర్కర్లు తదితరులు పాల్గొన్నారు. వైద్యాదికారి శ్రీనివాసరావు, డాక్టర్ శివ, డాక్టర్ మణిదీపిక, సీహెచ్‌వో శివరామయ్య తదితరులు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

## కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు



**బుచ్చి మార్చి 1 ప్రభాతవార్త :** రానున్న ఎన్నికలలో టిడిపికి 160 సీట్లు గ్యారెంటీ అని, కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని కోవూరు నియోజకవర్గం టిడిపి నియోజకవర్గం ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి పేర్కొన్నారు .బుచ్చిరెడ్డి పాళెం 5 వవార్డులో జరిగిన ప్రతి అడుగు ప్రజలకోసం కార్యక్రమంలో ఆయన మాట్లాడుతు ప్రజలు జగన్‌మోహన్‌రెడ్డి పాలన పట్ల విసిగి పోయారని విమర్శించారు. రానున్న ఎన్నికలలో వైసిపి మోసపూరిత పాలనకు బుద్ధి చెబుతారని అన్నారు. ఎక్కడ చూసిన సిద్ధం అనే బోర్డులు కనబడుతున్నాయని ప్రజలకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని, ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డిని సాగనంపేందుకు సిద్దంగా ఉన్నారని అన్నారు. ఎక్కడకు వెళ్లినా ప్రజలు టీడీపికి ఘన స్వాగతం చెబుతున్నారని అన్నారు. వైసిపి పాలన రాక్షస పాలన అని ఆయన అభివర్ణించారు. ఈకార్యక్రమంలో ఈకార్యక్రమంలో అధికారపార్టీ ప్రతినిధి చెముకుల కృష్ణ చైతన్య, మండపార్టీ అద్యక్షులు ఎం.వి శేషయ్య, బిసినాయకులు బత్తల హరికృష్ణా, వింజం రామానాయుడు , జూగుంట పురుషోత్తమ్, వల్లూరు రాఘవరెడ్డి, దుగ్గిశెట్టి హరినాద్, మైనార్టీ నాయకులు బచ్చాభాయి, అహ్మద్‌భాషా, కాలేషా ,అక్తర్, షబ్బీర్, జాపర్ భాయి, మహేష్‌నాయుడు, వల్లూరు శ్రీనివాసులు ,పలువురు టిడిపినాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్థిక నేరగాడు జగన్



**నెల్లూరు మార్చి 3, ప్రభాతవార్త-వైద్యం :** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన మోహన్‌రెడ్డి, ఆయన సతీమణి భారతి రెడ్డిలు ఆర్థికనేరగాళ్ళని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనం వెంకటరమణారెడ్డి అన్నాడు. ఆదివారం నగరంలోని టీడీపీ జిల్లా కేంద్ర కార్యాలయంలో వెంకటరమణారెడ్డి విలేఖరుల సమావేశం నిర్వహించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1999లో సరస్వతి పవర్స్ అనే కంపెనీని ఇద్దరు వ్యాపార దిగ్గజాలైన వైఎస్ జగన్, భారతీలు పెట్టారని, రూ.32కోట్లు అథరైజ్డ్ షేర్ క్యాపిటల్ చేశారన్నారు. అయితే ఇప్పటివరకు ఆ కంపెనీకి ప్రహరీ కూడా లేదన్నాడు. అయితే ఆ కంపెనీలో భార్యాభర్తలిద్దరూ రూ.87.8లక్షలు జగన్, అలాగే భారతీరెడ్డి రూ.80లక్షలు పెట్టుబడులు పెట్టారన్నాడు. 2019లో రూ.87.8లక్షలు, అలాగే భారతక్క రూ.80లక్షలు పెట్టుబడులు పెట్టారని తెలిపాడు. అదే ఏడాడి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సీఎం అయ్యాడన్నాడు. అయితే సరస్వతి పవర్ అనే కంపెనీయే లేదన్నాడు. సరస్వతి పవర్ అనే కంపెనీకి సంబంధించి ఇప్పటివరకు ఒక కార్యాలయం కాని, కనీసం వాచ్‌మెన్‌కి ఒక గుడిసె కాని, దానికి సంబంధించిన స్థలానికి ప్రహరీగోడ కూడా లేదన్నాడు. అలాంటి కంపెనీలో ఇంతలా పెట్టుబడులకి కోట్లాది రూపాయలు ఎలా సాధ్యమన్నాడు. 60రోజుల్లో రూ.87కోట్ల 80లక్షలకి ఆ కంపెనీ షేర్ మాత్రం రాకెట్‌లాగా ఎలా పెరిపోతోందో అర్థం కావడంలేదన్నాడు. ఇదెలా సాధ్యమని ఆయన ప్రశ్నించాడు. ఈ కంపెనీలో ఏలాంటి ప్రొడక్షన్ లేనప్పుడు, ఆదాయాలు ఎలావస్తాయన్నాడు. జగన్‌ని ఎందుకు జైల్లో పెట్టారో ఇప్పుడు అర్థమైందాని ఆయన వైసీపీ నాయకులను ప్రశ్నించాడు. ఒక కంపెనీలో ఏ ఒక్క వస్తువుని కూడా తయారు చేయకుండా ఎగుమతులు, దిగుమతులు లేకుండా ఎలా షేర్లు పెరుగుతున్నాయాని, జగన్, భారతీలు కలిసి బ్లాక్‌మనీని వైట్ చేసేందుకేనని, జగన్ కడిగిన ముత్యం కాదని ఒక ఆర్థిక ఉగ్రవాదన్నాడు. ఈ కంపెనీకి లైమ్‌స్టోన్ మైనింగుకి అనుమతులు కోరారన్నాడు. అసలు పవర్ కంపెనీ ఈ అనుమతులు ఎందుకని, అవి కావాల్సింది సిమెంటు కంపెనీకన్నాడు. 2008లో అనుమతులు కావాలని సరస్వతి పవర్‌కి డైరెక్టరైన వైఎస్ భారతి అడిగిందని ఆయన చెప్పాడు. ఆరోజు ఎంఎస్ఎంఈ, ఆర్ఓసీలో కాని ఆనాడు సరస్వతి పవర్స్‌కి లేదని, నెల తరువాత సిమెంటు కంపెనీ కూడా పెట్టుకోవచ్చని అనుమతులు వచ్చాయని తెలియచేశాడు. 2009లో ఎప్రిల్ 16న ఎన్నికలు జరిగి, ఫలితాలు వెలువడి సీఎంగా రాజశేఖర్‌రెడ్డి అవడం, 1,500.8ఎకరాలను రెండురోజుకి జీవో నంబర్ 107కింద మైనింగు లీజుకి అనుమతులు ఇచ్చారని చెప్పాడు. ఇలాంటి దోపిడీలకి పాల్పడ్డాడు కాబట్టే నిన్ను జైలుకు పంపించడంలో ఎలాంటి కుట్రలు జరగలేదన్నాడు. మీరు చేసిన అడ్డగోలు దోపిడీకే జైలుకు పోవడం జరిగిందని ఆయన ఉద్ఘాటించాడు. దాచేపల్లి, మాచవరం గ్రామాల్లో 1,515.8ఎకరాలు ప్రభుత్వం జగన్, భారతీలకి ఇచ్చిందని, అక్కడ లైన్‌స్టోన్‌కి రాయితీ టన్నుకి 5రూపాయలని, దానిపై సెస్సు 3రూపాయలన్నాడు. ఆ భూములకి లీజు ఏడాదికి రెండున్నర ఎకరాలకు 200 వందల రూపాయలని, అది కూడా జగన్‌కి ఉచితంగా ఇచ్చుకోవచ్చుకదాని ఆయన ఆగ్రహాన్ని వ్యక్తంచేశాడు. మైనింగుకి సంబంధించి భూములిచ్చిన వెయ్యి రైతు కుటుంబాలకి ఇక్కడ ఫ్యాక్టరీ స్థాపించగానే ఒకొక్క కుటుంబానికి ఒక ఉద్యోగమని, అబద్ధాలు చెప్పి ఆ కుటుంబాలని మోసం చేసింది జగనేనని ఆనం ఆరోపించాడు. రైతులు ఫ్యాక్టరీ రాలేదుకదాని రైతులు జగన్, భారతీలని తమకు కౌలుకి అయినా భూములని ఇవ్వమంటే, 2014లో ట్రాక్టర్లలో గూండాలని పంపి వారిపై పెట్రోలు బాంబులతో దాడులు చేయించడం దుర్మార్గమన్నాడు. 2014 అక్టోబర్ 7వ తారీఖున మీరు పంపిన గూండాలపైన, రైతులు కేసులు ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టింది ఇది వాస్తవమా కాదని ఆయన ప్రశ్నించాడు. ఆరోజు మాపార్టీ నాయకుడు కాబోయే ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసులు మిమ్మల్ని అడ్డుకోలేదని సూటిగా ప్రశ్నించాడు. భారతక్కా ఇదేనా మీకు రైతులపై ఉండే ప్రేమాన్నాడు. వెయ్యి కుటుంబాలు రైతులు మీకాళ్ల పట్టుకుంటే ఒక్క ఉద్యోగం ఇవ్వలేరాన్నాడు. 13ఏళ్ళలో మీరు రైతులకి అబద్ధాల చెప్పినదానికి జగన్, భారతీలపై ఎఫ్ఐఆర్ కట్టాలన్నారు. వైఎస్ జగన్ కంపెనీలు స్థాపిస్తామని చెప్పి భూములను వాడని అమర్‌రాజా 246 ఎకరాలు, కృష్ణపట్నంపోర్టు ఇలయన్స్‌లో 840 ఎకాలు, లులూ విశాఖపట్నంలో, ఇండస్ట్రియల్ పార్కులో ఆటోనగర్‌లో వందల ఎకరాలు వెనక్కి ఇమ్మని నోటీసులు ఇచ్చి తీసుకున్నారని, ఇప్పుడు దాచేపల్లి, మాచవరంలలో కూడా ఆ భూములను గ్రామస్తులకు అందిచేయాలని ఆయన డిమాండ్ చేశాడు. లేనిపక్షంలో టీడీపీ అధికారంలోని రాగానే వాటన్నింటినీ తిరిగి తీసుకుని ఇవ్వాల్సిన వాళ్ళకి ఇస్తాం, మిగతావి ప్రభుత్వానికి అప్పచెప్పడం జరుగుతుందని ఆయన హెచ్చరించాడు. సరస్వతి పవర్స్‌కి లైఫ్‌టైమ్ కృష్ణా వాటర్ కావాలని అడిగింది జగన్, భారతీరెడ్డిలని అందుకు సంబంధించిన రుజువులను చూపుతూ వీళ్ళే కాకుండా ఈ బిడ్డలు వాళ్ళ బిడ్డలకి బిడ్డలు సైతం కూడా వాటర్ వాడుకునేందుకు ఇలాంటివి అడిగేటప్పుడు కాస్తన్నా సిగ్గుండాలని, ఎందుకు కృష్ణానదే మాదని ఆక్రమించుకోండని ఆయన ఏద్దేవా చేశాడు. కార్యక్రమంలో ఆయనతోపాటు సికిందర్‌రెడ్డి ఉన్నాడు.

## వైసిపి మాజీ కౌన్సిలర్ మొలతాటి శేషమ్మ టిడిపిలో చేరిక



**కావలి, మార్చి 3 ప్రభాతవార్త :** కావలి పట్టణ వైసిపి మాజీ కౌన్సిలర్ మొలతాటి శేషమ్మ టిడిపిలో చేరారు. పట్టణంలోని 10,11 వార్డుల నుండి తండోపతండాలుగా వైసిపి నాయకులు తరలివచ్చి ఆదివారం టిడిపి అసెంబ్లీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. కావలి బాగుపడాలంటే కావ్య రావాలన్న ఉద్దేశంతో టిడిపిలో చేరామని తెలిపారు. కావలి ముసునూరు టిడిపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో 11వ వార్డు వైసిపి మాజీ కౌన్సిలర్ మొలతాటి శేషమ్మ, ఎస్సీ ఫిషర్‌మెన్ సొసైటీ చైర్మన్ ఆధ్వర్యంలో కావలి పట్టణం టిడిపి ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావు, ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆత్మకూరి నాగరాజు, మేడికొండ సుకుమార్, ఎస్సీ సెల్ కావలి పట్టణ ప్రధాన కార్యదర్శి వల్లేరు వెంకట కిరణ్‌కుమార్‌ల సమక్షంలో బొడ్డు వెంకట నారాయణ, మొలతాటి మనోహర్, మార్పిడి మాచర్ల, టి.సి.రామారావు, తదితరులు ఎక్కువ మంది తరలివచ్చి టిడిపిలో చేరారు. వారందరికి కావ్య కృష్ణారెడ్డి పార్టీ కండువలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం కావ్య మాట్లాడారు. తనను నమ్మి ఊళ్లకు ఊళ్ళు, వార్డులకు సంబంధించి వార్డుల ప్రజలు మద్దతు తెలపడమే కాకుండా వెంట నడుస్తామంటూ టిడిపిలో చేరడం ఎంతో ఆనందంగా వుందన్నారు. తనను అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు ప్రతిజ్ఞపూనడం చెప్పుకోదగ్గ విశేషమన్నారు. అభివృద్ధి కుంటుపడిన కావలిలో అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. నన్ను నమ్మి వచ్చిన ప్రతి ఒక్కరి రుణం తీర్చుకుంటామన్నారు. టిడిపిలో చేరిన నేతలు మాట్లాడుతూ అభివృద్ధి చేయగల, మాట మీద నిలబడే నమ్మకమైన వ్యక్తి కావ్య కృష్ణారెడ్డి అన్నారు. కావలి బాగుపడాలంటే, ప్రశాంత వాతావరణం రావాలంటే, దోపిడీలు, అరాచకాలు, అవినీతికి అడ్డుకట్ట పడాలంటే కావలి ఎమ్మెల్యేగా కావ్య కృష్ణారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. 16వ వార్డు నుండి 73 కుటుంబాలు వైసిపిని వీడి టిడిపిలో చేరిక. టిడిపి రాష్ట్ర పార్టీ దివ్యాంగుల ఉపాధ్యక్షులు మండవ వెంకట్రావు సారధ్యంలో 73 కుటుంబాల వారు వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆదివారం కావలి ముసునూరులోని టిడిపి కార్యాలయానికి తరలివచ్చారు. వారందరికి టిడిపి కావలి అసెంబ్లీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి పార్టీ కండువలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. 16వ వార్డు నేతలు ఇగుటూరి మాల్యాద్రి, పాశం రమణారెడ్డి, మోర్ల శివకుమార్ గౌడ్, వెంకట కృష్ణగౌడ్, బాబ్జి, పల్లవు శివ, విజయ్‌ల ఆధ్వర్యంలో తండోపతండాలుగా వైసిపి నుండి టిడిపిలో చేరారు. ప్రతి ఒక్కరికి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తానని, కావలిని అభివృద్ధి చేసి చూపిస్తానని కావ్య కృష్ణారెడ్డి తెలిపారు.

## టిడిపి సీనియర్ నాయకులు జొన్నలగడ్డ రామానాయుడు మృతి

**కలిగిరి, మార్చి03, ప్రభాతవార్త ;** టిడిపి సీనియర్ నాయకులు, వింజమూరు సమితీ మాజీ అధ్యక్షులు జొన్నలగడ్డ రామానాయుడు అనారోగ్యంతో మృతి చెందారు. కలిగిరి మండం, శిద్దనకొండూరుకు చెందిన రామానాయుడు గతకొంతకాలంగా అనారోగ్యంతో బాదపడుతూ శనివారం విజయవాడలోని వైద్యశాలలో తుదిశ్వాసవిడిచారు. ఆదివారం స్వగ్రామమైన శిద్దన కొండూరులో మానాయుడు అంత్యక్రియలు వందలాదిమంది అబిమానులు, బందువులమద్య నిర్వహించారు. కాగా జొన్నలగడ్డ రామానాయుడుకు జిల్లా రాజకీయాలలో ప్రత్యేక స్తానం ఉంది. తెలుగుదేశంపార్టీ ఆవిర్బావంనుండి పార్టీకోసం పనిచేశారు. పార్టీ పెట్టకముందు జనతాపార్టీలో ఉంటూ వింజమూరు సమితీ ప్రసిడెంట్‌గా పనిచేశారు. స్వర్గీయ గొట్టిపాటికొండపనాయుడు అనుచరుడిగా, పాతకాలం రాజకీయనాయకుడిగా పేరు సంపాదించుకున్నారు. రాజకీయాలలో ఒక ఒరవడితో రాజకీయాలు నడిపిన వ్యక్తిగా రామానాయుడికి పేరుంది. కలిగిరి మండలంలోనేకాక ఇతరమండలాలలో ప్రత్యేక స్తానం సంపాదించుకున్న రామానాయుడికి టిడిపిలో భలమైన బందువర్గంఉంది. ఉదయగిరి మాజీశాసన సబ్యులు బొల్లినేని వెంకట రామారావు రామానాయుడుకి అత్యంత దగ్గర బందువుఅనే చెప్పాలి. రామానాయుడు బౌతిక కాయాన్ని సందర్శించిన పలువురు నాయకులు; ఆదివారం రామానాయుడు బౌతిక కాయాన్ని స్వగ్రామమైన శిద్దనకొండూరుకు తీసుకురాగాఆయన బౌతిక కాయాన్ని పలువురు నాయకులు సందర్శించి అంజలి ఘటించారు. ఉదయగిరి మాజీ యంఎల్ఏలు బొల్లినేని వెంకట రాయారావు, కంభంవిజయరామిరెడ్డి, టిడిపి నాయకులు కాకర్ల సురేష్, కావ్యక్రిష్ణారెడ్డి, మెట్టుకూరి రామిరెడ్డి, మెట్టుకూరి రాంజీవిరెడ్డి, మద్దసాని వెంకటేశ్వర్లు ,సిపిఐ జిల్లా కార్యదర్శి దామాలంకయ్య, ఎపి రైతుసంఘజిల్లా నాయకులు బలిజేపల్లి వెంకటేశ్వర్లు, ఎపి వ్యవసాయ కార్మికసంఘ జిల్లా అద్యక్షులు దుర్గాబాబు, సిపిఐ కార్యవర్గ సబ్యులు కొప్పర్తినాగరాజు తదితరులు రామానాయుడు బౌతిక కాయాన్ని సందర్శించి అంజలి ఘటించారు. ఆయన కుటుంబసబ్యులకు తమ ప్రగాడసానుబూనిని తెలియ జేశారు.

## ఎమ్మెల్యే మనవరాలికి పోలియో చుక్కలు



**బుచ్చి మార్చి 3 ప్రభాతవార్త :** కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి మనవరాలు ఇతికారెడ్డికి బుచ్చిరెడ్డిపాళెం సిహెచ్‌సిలో నల్లపరెడ్డి గీతమ్మ,పూజితారెడ్డిలు పోలియో చుక్కలు వేయించారు.డాక్టర్ అహ్మద్‌భాషా పాపకు చుక్కలు వేశారు.ఈ కార్యక్రమంలో మున్సిఫల్ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ,వవ్వేరు బ్యాంకు చైర్మన్ టంగుటూరు మల్లికార్జునరెడ్డి , కౌన్సిలర్లు కోటంరెడ్డి లలితారెడ్డి, బిట్రగుంట ప్రమీలమ్మ, షేక్.షకిలాబేగం, మోర్ల జయంతి,శ్రీదేవి, కంతా అనంతమ్మ, పఠాన్ నస్రీన్,షేక్ ఇర్షాద్, మండల పార్టీ కన్వీనర్ చెర్లో సతీష్‌రెడ్డి, విజిలెన్స్ కమీటి సభ్యులు బట్టా ప్రవల్లిక,పలువురు వైసిపినాయకులు పాల్గొన్నారు.

## బోగోలు మండలంలో విజయవంతంగా పల్స్‌పోలియో కార్యక్రమం



**బిట్రగుంట, మార్చి 3 ప్రభాతవార్త :** బోగోలు మండలంలో ఆదివారం పల్స్‌పోలియో కార్యక్రమం విజయవంతమైంది. వైద్య ఆరోగ్య శాఖ ఏర్పాటు చేసిన వివిధ కేంద్రాల వద్ద చిన్నారులకు పల్స్‌పోలియో చుక్కలు వేశారు. విశ్వనాథరావుపేట పంచాయతీలో గ్రామ సర్పంచ్ గండూరు మంజుల పలు కేంద్రాలలో పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో ఎఎన్‌యంలు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## తుమ్మలపెంట పిహెచ్‌సి పరిధిలో పల్స్‌పోలియో విజయవంతం




**కావలి రూరల్, మార్చి 3 ప్రభాతవార్త :** కావలి రూరల్ మండలం తుమ్మలపెంట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో ఆదివారం నిర్వహించిన పల్స్‌పోలియో కార్యక్రమం విజయవంతమైంది. 5 సంవత్సరాల లోపు పిల్లలు 2909 మందికి గాను 2858 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేయడంతో 98.24 శాతం పూర్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ అనిల్‌కుమార్, డాక్టర్ హిమదీప్తి, సిహెచ్‌వో యం.వి.సుజాత, డియంయన్ యం.శాంతకుమారి, సూపర్‌వైజర్లు భాస్కర్, కృష్ణవేణి, ఎఎన్‌యంలు, యంసిహెచ్‌పిలు, ఆశా వర్కర్లు పాల్గొని పల్స్‌పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మిగిలిన పిల్లలకు సోమవారం గృహ సందర్శనాలు చేసి నూరు శాతం పూర్తి చేయడం జరుగుతుందని వైద్యాధికారులు తెలిపారు.

## పల్స్ పోలియో విజయవంతం



**వరికుంటపాడు,మార్చి 3,ప్రభాతవార్త :** చిన్నారుల్లో ఎలాంటి అంగవైకల్యం కలగకుండా ప్రభుత్వం పల్స్ పోలియో చుక్కల ప్రత్యేక కార్యాక్రమాన్ని చేపట్టగా ఆదివారం జరిగిన ఈ కార్యక్రమము 97 శాతం తో విజయవంతం అయ్యింది.మండల వైద్యాధికారిణిలు యు.కరిష్మా,షేక్ అయోషా ల ఆధ్వర్యంలో 3162 మంది చిన్నారులకు పోలియో చుక్కలను వేసారు.ప్రతి గ్రామంలో ప్రత్యేక సిబ్బందితో ఈ కార్యక్రమము నిర్వహించగా ,వైద్యాధికారుణిలు యు.కరిష్మా,షేక్ అయోషా,సిహెచ్‌వో రాజశేఖర్ రాజు లు బొగ్గు బట్టీల వద్ద,తెల్లరాయి పనులు చేసే చోట ఉండే చిన్నారుల వద్దకు వెళ్ళి పోలియో చుక్కలను వేశారు.అలాగే పిహెచ్‌ఎన్ సుశీలమ్మ వరికుంటపాడు బస్ స్టాండ్ వద్ద ప్రత్యేక క్యాంపులో బస్సులో ప్రయాణిస్తున్న చిన్నారులను గుర్తించి మరి పోలియో చుక్కలను వేశారు.ఇలా వైద్య సిబ్బంది తమ భాధ్యతగా ప్రతి చిన్నారికి పోలియో చుక్కలను వేయడం పట్ల ప్రజలు ప్రశంసిస్తున్నారు.ఈ కార్యక్రమములో హెల్త్ సూపర్‌వైజర్ వెంకటయ్య,హెల్త్ అసిస్టెంట్ యనమల శ్రీనివాసులు,ఇతర వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రామానాయుడు మృతి బాధాకరం

**నెల్లూరు మార్చి, ప్రభాతవార్త-వైద్యం :** టీడీపీ సీనియర్‌నేత వింజమూరు సమితి మాజీ అధ్యక్షుడు జొన్నలగడ్డ రామానాయుడు ఆకస్మికంగా మృతి చెందడం బాధాకరమని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నాడు. ఆయన మరణం ఉదయగిరి ప్రాంతానికి తీరని లోట్టన్నాడు. 1981-87 వరకు వింజమూరు సమితి అధ్యక్షుడిగా ఎనలేని సేవలను అందించాడన్నాడు. జొన్నలగడ్డ ఒక క్రమశిక్షణ గల నాయకుడన్నాడు. నిస్వార్థంగా నిజాయితీగా అవినీతికి తావులేకుండా ప్రజలకు సేవ చేసిన వ్యక్తని కొనియాడాడు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తున్నానని బీద ఆ ప్రకటనలో తెలిపాడు.

## వేగంగా కల్వర్టు నిర్మాణ పనులు



**కోవూరు, మార్చి 3 ప్రభాతవార్త :** కోవూరు మండలం గుమ్మలదిబ్బ ప్రాంతంలో జిల్లా మినరల్ ఫౌండేషన్ ట్రస్టు నిధులు 2.45 కోట్ల వ్యయంతో జరుగుతున్న కల్వర్టు బ్రిడ్జి నిర్మాణ పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి ప్రత్యేకంగా చొరవ తీసుకుని జిల్లా కలెక్టర్ ద్వారా ఈ నిధులు విడుదల చేసేందుకు ప్రత్యేక దృష్టి సారించారు. గతంలో వర్షాకాలం సమయంలో ఈ కలుజు ప్రాంతం గుండా గుమ్మలదిబ్బ, పాటూరు, దామరమడుగు వెళ్లాలంటే ద్విచక్ర వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. ఈ నేపథ్యంలో ఇంత నిధులు వెచ్చించి ఈ నిర్మాణ పనులు చేపట్టడం పట్ల ఈ ప్రాంత వాసులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ నిర్మాణ పనులు పూర్తయితే వర్షాకాలంలో సైతం ఎటువంటి ఇబ్బందులు లేకుండా రాకపోకలు సాగించేందుకు వీలు కలుగుతుందని గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## సైదాపురంలో పల్స్‌పోలియో విజయవంతం



**సైదాపురం, మార్చి 3, ప్రభాతవార్త** సైదాపురం మండలంలో పల్స్‌పోలియో విజయవంతంగా చిన్నపిల్లలకు వేయడం జరిగిందని వైద్యులు జనార్ధన్, శ్రీధర్‌బాబు తెలిపారు. సైదాపురం, పీహెచ్‌సీ పరిధిలో 98శాతంతో 2397 మంది చిన్న పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరిగిందని, అలాగే గిద్దలూరు పీహెచ్‌సీ పరిధిలో 90శాతంతో 2001 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరిగిందనివారు తెలిపారు. తల్లి దండ్రులు బాధ్యత తీసుకొని చిన్న పిల్లలకు పోలియో వేపించినందుకు ధన్యవాదాలు అని అన్నారు.

**శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానము**
మాలకొండ, వలేటివారిపాలెం మండలం, నెల్లూరు జిల్లా.

ఆర్.సి.నెం.ఎ1/01/2024 తేది: 04-03-2024

**ఈ-టెండరు, సీల్డు టెండరు కం బహిరంగ వేలం ప్రకటన**

దేవస్థానమునకు భక్తులచే సమర్పించబడు తలనీలాలు ప్రోగు చేసుకొను హక్కునకు తేది.01-04-2024 నుండి 31-03-2025వరకు అనగా ఒక సంవత్సర కాలమునకు నాలుగవ పర్యాయము ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండర్లు కోరబడుచున్నవి. తదుపరి వివరములకు www.apeprocurement.gov.in. లో చూడగలరు. సీల్డు టెండర్లు దాఖలు చేయువారు దేవాలయ కార్యాలయం వద్ద టెండరు షెడ్యూలు కొనుగోలు చేసి తేది.15-03-2024 ఉదయం గం. 10.00 లోపు టెండరు బాక్సు యందు దాఖలు చేయవలెను.

బహిరంగ వేలము జరుగు తేది. 15-03-2024 ఉదయం గం.10-30 ని.లకు

ఉప కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి
సెల్: 9491000732

## 'కాకర్ల' విజయానికి జనసేన కృషి



**వింజమూరు,మార్చి3,ప్రభాతవార్త :** ఉదయగిరి నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ గెలుపుకు నియోజకవర్గంలోని జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేస్తామని కొల్లు అన్వేష్, నిమ్మలపల్లి రాంచైతన్యలు పేర్కొన్నారు. ఆదివారం వింజమూరులోని కాకర్ల చారిటబుల్‌ట్రస్ట్ కార్యాలయంలో జనసేన నాయకులు సురేష్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా సురేష్ మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గ ప్రజలు ఎంతో ఆప్యాయత, ప్రేమతో తెలుగుదేశంపార్టీ గెలుపుకు కృషి చేస్తారన్న నమ్మకం ఉందన్నారు. గడిచిన 2సంవత్సరాలుగా కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రతి కార్యక్రమం ఎంతో విజయవంతంగా నిర్వహించారన్నారు. ట్రస్ట్‌ద్వారా అందిస్తున్న కార్యక్రమాలను సద్వినియోగం చేసుకున్నారన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో నియోజకవర్గంలోని జనసేన, తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలతో సమన్వయంగా ఎన్నికల బరిలో నిలిచి గెలుపుకు కృషి చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో కొండాబత్తిన రామూ ర్తి, ఆకుల వెంకట్, పఠాన్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.

## వింజమూరులో పల్స్‌పోలియో 96.89శాతం



**వింజమూరు,మార్చి3,ప్రభాతవార్త :** వింజమూరు మండలంలో ఆదివారం జరిగిన పల్స్‌పోలియోకార్యక్రమం 96.89శాతం జరిగిందని చాకలికొండ వైద్యాధికారి డాక్టర్ మురళీధర్, డాక్టర్ సుజన తెలిపారు. స్థానిక పాతబస్టాండ్ సెంటర్‌లో పల్స్‌పోలియో కార్యక్రమానికి విశ్రాంతి డిఎంఅండ్‌హెచ్ఒ డాక్టర్ మాశిలామణి, జడ్పీటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి, సొసైటీ చైర్మెన్ మలిరెడ్డి విజయకుమార్‌రెడ్డిలు హాజరై పోలియోచుక్కల కేంద్రానికి వచ్చిన చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.ఈసందర్భంగా డాక్టర్ మాశిలామణి మాట్లాడుతూ ప్రస్తుతం మన రాష్ట్రంలో అక్కడక్కడ ఉంటున్న వైరస్‌ను పూర్తిస్థాయిలో రూపుమాపేందుకు పల్స్‌పోలియో కార్యక్రమం ఉపయోగపడుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పోలియోరహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. భారతదేశంలో ఎప్పుడు పోలియో వచ్చినా పోలియో మహమ్మారిని తుదముట్టించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నా యన్నారు. ఈకార్యక్రమంలో సిహెచ్ఒ గిరికుమారి, సూపర్‌వైజర్ వెంకటరెడ్డి, ఆశవాలంటీర్ అరుణ, ఎఎన్‌ఎంలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## అత్యాచారం కేసులో నిందితుడు అరెస్టు

**సైదాపురం, మార్చి 3, ప్రభాతవార్త :** మండలంలోని ఇటీవల ఓ గ్రామంలో మైనర్ బాలికపై అత్యాచారం చేసిన ఘటనలో నిందితుడు అయిన షేక్ మస్తాన్‌భాషాను ఆదివారం అరెస్టు చేసినట్లు సైదాపురం ఎస్సై విజయ్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లూరు దిశ పోలీసు స్టేషన్ డీఎస్పీ వారి సిబ్బంది సహాయంతో నిందితుడు అయిన మస్తాన్‌భాషా సైదాపురంలో ఉన్న బ్రిడ్జి సెంటర్ వద్ద ఉన్నట్లు వచ్చిన సమాచారం మేరకు నిందితుడిని అరెస్టు గూడూరు కోర్టుకు తదుపరి దర్యాప్తు నిమిత్తం తరలించడం జరిగిందని విజయ్‌కుమార్ తెలిపారు.

## ప్రతి రోజూ బజార్ సెంటర్‌లో ట్రాఫిక్ జామ్ తప్పదా ?



**కోవూరు, మార్చి 3 ప్రభాతవార్త :** కోవూరులోని ప్రధాన రహదారి బజార్ సెంటర్‌లో ప్రతి రోజూ రాత్రి 7 గంటల నుంచి 9 గంటల వరకు ఈ దారి గుండా ద్విచక్ర వాహనచోదకులు పయనించాలంటే నరకయాతన పడుతున్నారు. నిత్యం ఈ రహదారి గుండా వందల సంఖ్యలో ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కార్లు , బస్సులు ప్రయాణిస్తూనే ఉన్నాయి. ముఖ్యంగా ఈ బజారు సెంటర్ ప్రాంతంలో ప్రభుత్వ మద్యం దుకాణం ఉండడంతో సాయంత్రం అయ్యేసరికి ఈ ప్రాంతంలో మందుబాబుల జోరు అధికంగా ఉంటుంది. తమ వాహనాలను ఎక్కడంటే అక్కడ అడ్డదిడ్డంగా పార్కింగ్ చేయడంలో ద్విచక్ర వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా పోలీసు అధికారులు స్పందించి ఈ ప్రాంతంలో ట్రాఫిక్ జామ్ జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. కనీసం జిల్లా అధికారులైనా ఈ వేళల్లో కోవూరు బజారు సెంటర్‌కు వస్తే వారికి ప్రజలు పడే బాధ అర్థమవుతుందని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణకు కృషి

**కందుకూరు,మార్చి3,ప్రభాతవార్త :** కందుకూరు నియోజకవర్గంలో శాంతి భద్రల పరిరక్షణకు రాజీలేకుండా కృషి చేస్తానని కనిగిరి ఎమ్మెల్యే,ప్రస్తుత కందుకూరు సమన్వయకర్త బుర్ర మధుసూదన్ యాదవ్ అన్నారు.ఆదివారం మధ్యాహ్నం ఆలావారి కళ్యాణ మండపంలో పాత్రికేయుల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ,కందుకూరు వైకాపా టికెట్టు బీసీఐన తనకు కేటాయించిన జగన్మోహన్‌రెడ్డి ఈ సందర్భంగా బుర్రా ధన్యవాదాలు తెలియజేశారు.రాజకీయ మేధావి,సీనియర్ నాయకులు ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి గారి ఆశీస్సులతో తన మిత్రుడు తూమాటి మాధవరావు సహకారంతో కందుకూరు వైకాపా ఎమ్మెల్యే బరిలో ఉన్నట్లు తెలిపారు.కందుకూరు ప్రజలు తనను ఆశీర్వదించాలని, కందుకూరును ఇతోధికంగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని బుర్ర మధుసూదన్ యాదవ్ తెలిపారు. రామాయపట్నం పోర్టు వల్ల పదివేల ఉద్యోగాలు అందుబాటులోకి వస్తాయన్నారు.గతంలో టిడిపి కందుకూరు ప్రజలను భయభ్రాంతులకు గురి చేసిందని,దీన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజల విజ్ఞతతో వైకాపాకు ఓటు వేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో వైకాపా పట్టణ అధ్యక్షుడు షేక్.రఫీ,న్యాయవాది ముప్పవరపు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంధాలయంలో చదవటం మాకిష్టం కార్యక్రమం

**ఉలవపాడు, మార్చి 3, ప్రభాతవార్త :** ఉలవపాడు శాఖ గ్రంధాలయంలో ఆదివారం విద్యార్థులకు చదవటం నాకిష్టంపై కార్యక్రమానికి నిర్వహించారు. దీనిలో భాగంగా వారితో వివిధ రకాల కథలు, విజ్ఞానాన్ని అందించే పుస్తకాలను చదివించారు. స్థానిక గ్రంధాలయ అధికారి దాసరి కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రపంచంలో జరిగే విషయాలు తెలుసుకునేందుకు విద్యార్థులు రోజు దినపత్రికలు చదవాలన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు విజ్ఞానం అవసరం అన్నారు. రోజు విద్యార్థులు గ్రంధాలయానికి రావాలన్నారు.



## పోలియో చుక్కలు వేయిస్తాం..పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం



**ముత్తుకూరు,మార్చి3,ప్రభాతవార్త :** ముత్తుకూరు మండలం పిహెచ్‌సి పరిధిలో ఆదివారం నుండి మూడురోజులపాటు నిర్వహించనున్న పల్స్‌పోలియో కార్యక్రమం ప్రారంభించారు.ముత్తుకూరు మండల పరిషత్ అధ్యక్షురాలు గండవరం సుగుణ పిహెచ్‌సిలో పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఎంపిడివో లక్ష్మణ్‌కుమార్,ముత్తుకూరు మండల వైద్యాధికారిణి చందనప్రియ ముత్తుకూరు వైద్యులు చైతన్య,పిహెచ్‌సి విలాంగిని తదితరులు పాల్గొన్నారు.మండలంలో పోలియో చుక్కలకు అర్హులుగా గుర్తించిన 7541మంది పిల్లలకు పోలియోచుక్కలు వేసేందుకు 73బూతును ఏర్పాటు చేయడమైంది.మొదటిరోజు బూత్ అక్టివిటీస్ మాత్రమే ఉంటాయి. సోమ,మంగళ వారాల్లో రెండురోజులపాటు బోత్ మెంబర్స్ ఇంటింటి సర్వే నిర్వహించి తప్పిపోయిన పిల్లలకు మూడు శాతం పోలే చుక్కలు వేసి ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## పోలియో చుక్కలకు సహకరించాలి



**కోవూరు, మార్చి 3 ప్రభాతవార్త :** ప్రభుత్వం పోలియో మహమ్మారిని పూర్తిస్థాయిలో తరిమికొట్టేందుకు ఏర్పాటు చేసిన పల్స్ పోలియో చుక్కలను అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి 5 సంవత్సరాల లోపు పిల్లలకు ఈ పోలియో చుక్కలు వేయించాలని మండల పరిషత్ ఉపాధ్యక్షుడు నరసింహులురెడ్డి తెలిపారు. స్థానిక ఆరోగ్య ఉప కేంద్రంలో ఆదివారం చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రత్యేకంగా చొరవ తీసుకుని ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నారని, ఇందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. తల్లిదండ్రులు తమ చిన్నారులకు ఈ పోలియో చుక్కలు వేయించి విజయవంతం అయ్యేలా సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

## బియంఆర్ సహకారంతో సంయుక్త సేవా సంస్థ సంరక్షణలో వున్న పిల్లలకు అన్నదానం



**కావలి రూరల్, మార్చి 3 ప్రభాతవార్త :** కావలి తుపాన్‌నగర్‌లోని సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో ఆ సంస్థ సంరక్షణలో వున్న పిల్లలకు రాజ్యసభ సభ్యులు డాక్టర్ బీద మస్తాన్‌రావు సహకారంతో ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ సభ్యులు యం.అజిత్‌బాబు మాట్లాడుతూ గత నెలలో సంయుక్త నృత్య కళానిలయం పునఃప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ బీద మస్తాన్‌రావు విచ్చేసి సంయుక్త సేవా సంస్థ సంరక్షణలో వున్న పిల్లలకు మంచి భోజనం పెట్టమని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్రకు ఆర్థిక సహాయం చేయడం జరిగిందన్నారు. ఆయన ఆర్థిక సహాయంతో పిల్లలకు అన్నదానం నిర్వహించడం జరిగిందన్నారు. బీద మస్తాన్‌రావు గత 8 సంవత్సరాలుగా సంస్థ చేస్తున్న సేవలకు ఆర్థిక సహాయం చేస్తూ మానవత్వం చాటుకోవడం జరిగిందన్నారు. అంతేకాకుండా సంయుక్త నృత్య కళానిలయానికి అవసరమైన అద్దెను కూడా చెల్లించడం జరిగిందన్నారు. సంరక్షణలో వున్న పిల్లలకు అన్నదానం చేయడం చాలా సంతోషంగా వుందని సంయుక్త సేవా సంస్థ ద్వారా బీద మస్తాన్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంయుక్త సేవా సంస్థ సభ్యులు షేక్ ఖాదర్‌బాషా, వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర, పిల్లల ట్యూషన్ టీచర్లు షరీనబాను, హదియా, అఫ్సానలు పాల్గొన్నారు.

## 90 శాతం పోలియో చుక్కలు



**కోవూరు, మార్చి 3 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని 70 బూత్‌లు, 7 రూట్లు 74,38 మంది చిన్నారులకు ఆదివారం పల్స్ పోలియో చుక్కలు వేయాలనే లక్ష్యంగా 7001 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరిగిందని ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నిరంజన్ తెలిపారు. మొత్తం 90 శాతం పూర్తయిందని, మిగిలిన చిన్నారులకు 4,5,6 తేదీల్లో ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు.

**- పోలియో చుక్కలు వేసిన జెడ్పీటీసీ**

కోవూరు పట్టణంలోని పలు పల్స్ పోలియో కేంద్రాల్లో ఆదివారం జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీరామాంజనేయులు, ఎంపీహెచ్ఏ శ్రీనివాసులురెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ ప్రసాద్, ఆరోగ్య సిబ్బంది, ఆశా , అంగన్‌వాడీ కార్యకర్తలు ఉన్నారు.

## ఆత్మీయ సమావేశంలో వైకాపా నేతలు సందడి



**వరికుంటపాడు,మార్చి 3,ప్రభాతవార్త :** ఉదయగిరి నియోజకవర్గంలో రానున్న ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా సాగుతున్న ప్రచారంలో భాగంగా నియోజక వర్గ వైకాపా సమన్వయకర్త మేకపాటి రాజగో పా ల్‌రెడ్డి,ఆయన తనయుడు మేకపాటి అభినవ్ రెడ్డిలు ఆదివారం బెంగుళూరు లో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో వరికుంటపాడు మండల నేతలు సందడి చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అథిధిగా వైకాపా యువజన రాష్ట్ర అధ్యక్షులు ,ఆంధ్రప్రదేశ్ యువకుల ఆరాధ్యుడు ,రాష్ట్ర స్పోర్ట్స్ ఆధారిటి (శాప్)చైర్మన్ బైరెడ్డి సిద్దార్థ రెడ్డి,రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ హరిష్‌కుమార్ యాదవ్ లు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ఉదయగిరి మాజీ ఎఎంసి చైర్మన్ షేక్ అలీఅహ్మద్,మండల పార్టీ కన్వీనర్ మందలపు తిరుపతినా యు డు,వైకాపా జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ మాగంటి శ్రీనివాసులు,తూర్పు చెన్నంపల్లి సర్పంచ్ యర్రమల ప్రభా కర్,తోటల చెరువుపల్లి సర్పంచ్ పేర్ణంపాటి పెద్ద మౌలాలి,తోటల చెరువుపల్లి వైకాపా నేతలు ముల్లంగి శ్రీని వాసులు,ముల్లంగి శ్రీధర్,పగడాల మాధవ్,కె.వర నారాయణ,వేల్పుల జయ,విరువూరు వైసిపి నేతలుము డియాల మురళి,గోను శ్రీకాంత్ తదితర నేతలు ఆత్మీయ సమావేశంలో పాల్గొని,ముఖ్య అథిధులు ఇచ్చిన దిశ నిర్ధేశానుసారం రాబోవు ఎన్నికల్లో మేకపాటి రాజగోపాల్‌రెడ్డి విజయం కోసం కృషి చేస్తామన్నారు.

## బైక్ బోల్తా ..యువకుడు మృతి



**వరికుంటపాడు,మార్చి 3,ప్రభాతవార్త :** మండలంలోని గొల్లపల్లి గ్రామ శివారులో బైక్ బోల్తా పడిన ఘటనలో యువకుడు మృతి చెందిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది.స్ధానికులు తెలిపిన వివరాల మేరకు మండలంలోని కాంచెరువు ఎస్టి కాలనీ కి చెందిన జయంపు దుర్గయ్య(26) అను యువకుడు వ్యక్తిగత పనుల నిమిత్తం పామూరు నుండి తన స్వగ్రామనికి పల్సర్ బైకు పై వస్తుండగా గొల్లపల్లి గ్రామ శివారులో మలుపు వద్ద బైక్ ప్రక్కన మట్టి కుప్పల్లో బోల్తా పడడంతో అతను అక్కడిక్కడే మృతి చెందారన్నారు.ప్రమాదం జరిగిన విషయం తెలుసుకున్న ఉదయగిరి సిఐ గిరిబాబు, ఎస్సై తిరుపతయ్య తన సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి వెళ్ళి ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని తెలిపారు. మృతుని కి భార్య,ఓ కుమారుడు,ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

## ప్రజా ప్రభుత్వ ఏర్పాటే కొట్టే ఉధయభాస్కర్ లక్ష్యం



**నెల్లూరు,మార్చి3 ప్రభాతవార్త-విద్య** రానున్న ఎన్నికల్లో జనసేన-తెలుగుదేశం ల ప్రజా ప్రభుత్వ ఏర్పాటే లక్ష్యంగా జనసేన నాయకులు కొట్టే ఉదయభాస్కర్ ప్రచార రథాలను ఏర్పాటుచేయటం సంతోషంగా ఉందని తెలుగుదేశం,జనసేన నాయకులు పేర్కొన్నారు. జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ ఆదేశాల మేరకు రాష్ట్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించేందుకు ప్రారంభించిన25 ప్రచార రథాలు ఆదివారం నెల్లూరు నగరానికి చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఆయా రథాలను నగరంలోని స్దానిక 3వ డివిజన్‌లోని వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిని జిల్లాలో ప్రచార కార్యక్రమాలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధులుగా తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు అబ్దుల్‌అజీజ్,నగర అధ్యక్షులు మాదిమాల మధు, జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సుందర రామిరెడ్డి, అధికార ప్రతినిధి కారంపూడి కృష్ణారెడ్డి,సీనియర్ నాయకులు ఏటూరి రవికుమార్‌లు పాల్గొని జెండా ఊపి కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు నెల్లూరు జిల్లాకు చెందిన కొట్టే ఉదయభాస్కర్ అమెరికాలో సాఫ్ట్‌వేర్ రంగంలో అగ్రగామిగా నిలవటం సంతోషంగా ఉందన్నారు. అలాంటి వ్యక్తులు తమ పార్టీలకు మద్దతుగా ప్రచార రధాలను ఏర్పాటుచేయటం గర్వకారణమన్నారు. నెల్లూరు నలుమూలల్లో తెలుగుదేశం అభ్యర్ధి నారాయణ గెలుపుకోసం అందరూ కష్టపడుతున్నారన్నారు. జనసేన పార్టీ నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ వేములపాటి అజయ్‌కుమార్ సూచనలతో జనసేన నాయకులు కూడా అభ్యర్ధుల గెలుపుకోసం పాటుపడటం అభినందనీయమని కొనియాడారు. వైకాపా అధికారంలోకి వచ్చిన నాటినుండి అభవృద్ధి కుంటుపడిందని, రాష్ట్రం తిరోగమనంలో ఉందన్నారు. సామాన్యులు, మద్యతరగతి ప్రజల జీవనం దుర్భరంగా సాగుతుందని, అందిన కాడికి అప్పులు చేసి రా ష్ట్ర ముఖ్యమ ంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రాని దివాలా తీయించారని ఆవేదన వ్యక్తంచేశారు. రాష్ట్ర భవిష్యత్‌కోసం, యువతకు ఉపాధి కల్పించటం కోసం, ప్రజలు సుభిక్షంగా ఉండటం కోసం ప్రజలు రానున్న ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వానికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత చిరంజీవి యువత ఉపాధ్యక్షులు పావుజెన్ని చంద్రశేఖర్‌రెడ్డి, వీరమహిళలు కృష్ణవేణి, నాగరత్నం, హసీనా, నందిని, రేణుక, రాధమ్మ, నిర్మల, నాయకులు సూరి, శ్రీను,ప్రసన్న, బన్నీ, ప్రశాంత్‌గౌడ్, హేమచంద్ర, శరవణ,తెలుగుదేశం నాయుకులు శ్రీనివాసులు, రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నోటిఫికేషన్‌తో ఖాళీ కానున్న వైసీపీ



**నెల్లూరు మార్చి 3, ప్రభాతవార్త-వైద్యం** రానున్న సార్వత్రిక ఎన్నికలు 2024 నోటిఫికేషన్ వెలువడిన తరువాత ఈ రూరల్ నియోజకవర్గంలో వైసీపీ జెండా పట్టేందుకు ఒక్క కార్యకర్త కూడా మిగలడని తెలుగుదేశం పార్టీ రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అన్నాడు. ఆదివారం నగరంలోని రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో 29, 30, 32వ డివిజన్లకు చెందిన ఆసిఫ్‌బాష, తిరుమలనగర్‌కి చెందిన వడ్డెర సంఘం నాయకుడు తురకా రామకృష్ణ వారి మిత్రబృందం ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డిల సమక్షంలో టీడీపీలో చేరారు. వారందరికి పార్టీ కండువాలను కప్పి సాదరంగా ఆహ్వానించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ చేపడుతున్న వ్యతిరేక విధానాలతో విసిగిపోయిన ప్రజలు, నాయకులు టీడీపీలోకి వస్తున్నారన్నాడు. మరో రెండునెలల్లో వైసీపీ పాలన అంతమవుతుందన్నాడు. ఈ కార్యక్రమంలో మన్నేపల్లి రఘు, కూకటి హరిబాబు, ఖాదర్‌బాషా, ఓబుల్‌రాజు, రాముడు, లక్ష్మణుడు, మస్తానయ్య, డిల్లీబాబు, చాణిక్యపురి మస్తాన్, సుబ్బరాయుడు, శ్రీనివాసులురెడ్డి, వంశీ, హఫీజ్, నవీన్‌రెడ్డి, బంగా రమణయ్య, నావూరు శైలేంద్రబాబు, తోట సునీల్‌గోపి, అరుణమ్మ, నీళ్ళ పెంచలమ్మ, ఇంతియాజ్, ఎస్‌డి మీరాజహీర్, తదితరులు పాల్గొన్నారు.

## ఉదయగిరిలో పోలియో చుక్కల కార్యక్రమం విజయవంతం



**ఉదయగిరి,మార్చి2,ప్రభాతవార్త** మండలకేంద్రమైన ఉదయగిరిలోని గండిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శివకల్పనారెడ్డి జాతీ య పోలియో దినోత్సవం సంద ర్భంగా ఉదయగిరి బస్టాండ్ సెంటర్లో ప్రత్యేక కౌంటర్‌ను ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ మండలంలోని గ్రా మాల్లో పూర్తిస్థాయిలో 5సంవత్సరాల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు అందించడం జరిగింది.వైద్య సిబ్బందితో గ్రామాల్లోని ప్రతి ఇంటిని సందర్శించి పోలియో చుక్కలు అందించడంతో పూర్తిస్థాయిలో విజయవంతమైయ్యామని తెలిపారు.ఎక్కడికక్కడ సిబ్బందని ఏర్పాటు చేసి ప్రయాణంలో ఉన్న పిల్లల దగ్గర నుండి ఇంటివద్ద ఉన్న పిల్లల వరకు ప్రతి ఒక్కరికీ పోలియో చుక్కల వేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది మన్సూర్ ఆలీ తదితరులు పాల్గొన్నారు.

## మైదాన ప్రాంతాల్లోని గిరిజనులకు ఎమ్మెల్యే సీట్లు కేటాయించాలి

**నెల్లూరు మార్చి 3, ప్రభాతవార్త-వైద్యం** రాష్ట్రవ్యాప్తంగా మైదానం ప్రాంతాల్లో 25లక్షలమంది గిరిజనులు ఉన్నారని, వారు కూడా దామాషా ప్రకారం శాసనసభ్యులుగా పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలని, భారతీయ జనతాపార్టీ గిరిజనమోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోట్లూరి శ్రీనివాసులు ఆదివారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధ్రీశ్వరీకి లేఖ వ్రాసినట్లు ఆదివారం ఆయన ఒక ప్రకటనలో తెలిపాడు, ఉమ్మడి ఏపీలో 294 ఎమ్మెల్యే సీట్లకుగాను 6పర్సెంట్ ప్రకారం 18స్థానాలను కేటాయించారని, అన్నిస్థానాలను ఏజెన్సీ ప్రాంతాల్లోనే కేటాయించడం జరిగిందన్నాడు. నెల్లూరుజిల్లాలో 1962లో కావలి స్థానాన్ని గిరిజనులకి కేటాయించారని, ప్రస్తుతం ఆస్దానం ఏమైందో అర్థం కావడంలేదన్నాడు. ఆరు పర్సెంట్ ప్రకారం 11ఎమ్మెల్యే సీట్లు గిరిజనులకు ఉండాలని, అయితే 7స్థానాలు మాత్రమే ఎస్టీలకు కేటాయించడం ఏమిటని, వాటిని కూడా ఏజెన్సీ ప్రాంతాలకే కేటాయించడం సరికాదన్నాడు. మైదానం ప్రాంతాలలో నెల్లూరుజిల్లాలో గిరిజనులు ఎక్కువమంది ఉన్నారని, వారి పరిస్ధితి ఏమిటని ప్రశ్నించాడు. చిత్తూరు, ప్రకాశం, గుంటూరు, కృష్ణ, కడప జిల్లాలలో కూడా ఉన్నారని, ప్రధాని నరేంద్రమోదీ సమాజంలో అట్టడుగుస్థానంలో ఉన్న గిరిజనులనపి గుర్తించి దేశ ప్రథమ పౌరురాలిగా రాష్ట్రపతిగా చేసినట్లు, మీరు కూడా మైదాన ప్రాంతంలోని గిరిజనులు కోల్పోయిన 4 ఎమ్మెల్యే సీట్లను జనరల్ స్థానాల్లో కేటాయించాలని పురంధ్రీశ్వరిని కోరాడు. గిరిజనులకు ఆ సీట్లను కేటాయించి వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపాలని దగ్గుబాటి పురంధ్రీశ్వరీని ఆ లేఖలో కోరినట్లు ఆ ప్రకటనలో పోట్లూరి తెలిపాడు.

## ప్రొఫెషనల్స్ వింగ్ అధ్యక్షుడుగా రూపినేని



**నెల్లూరు మార్చి 3, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజెరపు అచ్చెన్నాయుడు ఆదేశాల మేరకు నెల్లూ రుజిల్లా , 118-నెల్లూరు రూరల్ అసెంబ్లీ నియోజకవర్గం టీడీపీ ప్రొఫెషనల్స్ వింగ్ అధ్యక్షుడిగా రూపినేని వెంకటసాయిగణేష్‌ని నియమిస్తున్నట్లు, టీడీపీ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి,టీడీపీ నాయకుడు కోటంరెడ్డి గిరిదర్‌రెడ్డిలు, ఆదివారం నగరంలోని కేవిఆర్ పెట్రోల్ బంకు సమీపంలో ఉన్న రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో గణేష్‌కి నియామకపత్రాన్ని అందచేశాడు. ప్రధాన కార్యదర్శిగా పునగోటిమునిశేఖర్‌నాయుడుని నియమించారు.రాష్ట్ర కార్యదర్శిదొడ్డపనేని రాజానాయుడు పాల్గొన్నారు.

## పీఎం విశ్వకర్మయోజన సెలక్షన్ కమిటీసభ్యుడుగా బైరి శ్రీనివాస్



**నెల్లూరు మార్చి 3, ప్రభాతవార్త-వైద్యం** భారత ప్రభుత్వ, ఎంఎస్‌ఎంఈ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో అమలు జరుగుతున్న ప్రధానమంత్రి విశ్వకర్మయోజన సెలక్షన్ కమిటీసభ్యుడిగా బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బైరి శ్రీనివాస్‌ని నియమిస్తున్నట్లు భారతీయ జనతాపార్టీ ఓబీసీమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు, విశ్వకర్మయోజన పథక రాష్ట్ర ఇన్‌చార్జ్ రొంగల గోపిశ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పథకానికి సంబంధించి ఈ కమిటీకి చైర్మన్‌గా జిల్లా కలెక్టర్, జీఎం, డిపిసీ సభ్యుడు, కన్వీనర్‌గా జిల్లాలోని 12శాఖల అధికారులు సభ్యులుగా కమిటీని ఏర్పాటు చేయడం జరిందని బైరి తెలిపాడు. అంతరించిపోతున్న చేతివృత్తులు కనుమరుగైపోతున్న సాంప్రదాయ వృత్తులను కాపాడి, ఆ చేతివృత్తుల కుటుంబాలను ఆర్ధికంగా అభివృద్ధి చేయాలన్నదే ప్రధాని నరేంద్రమోదీ ప్రధాన ఉద్దేశ్యమని, అందులో భాగమే ఈ విశ్వకర్మయోజన పథకాన్ని బీజేపీ ప్రవేశపెట్టడం జరిగిందని బైరి శ్రీనివాసులు ఆ ప్రకటనలో పేర్కొన్నాడు. ఈ సందర్భంగా నన్ను ఈ పథకంలో భాగంచేసిన మోదీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపాడు.

## బీసీ బాలికల వసతి గృహనిర్వహణ భేష్



**నెల్లూరు టైన్, మార్చి 3, ప్రభాతవార్త** నెల్లూరు నగరంలోని భక్తవత్సల నగర్ నెల్లూరులోని బీసీ బాలికల వసతి గృహ నిర్వహణ భేష్‌గా ఉందని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమాధికారి వై.వెంకటయ్య తెలిపారు. ఆదివారం ఆయన వెనుకబడిన తరగతుల బాలికల సంక్షేమ వసతి గృహాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. వసతి గృహంలోని బాలికల సంఖ్యను ఆయన స్వయంగా లెక్కించారు. హాజరు పట్టిలో 104 నమోదు ఉండగా 104 మంది బాలికలు ఉన్నారని తెలిపారు. బాలికలకు ఆహార పదార్ధాలు సైతం నాణ్యంగా అందజేస్తున్నారని ప్రశంసించారు. ఆయన మధ్యాహ్నం భోజనాన్ని స్వయంగా తిని రుచి చూశారు. వసతి గృహ ప్రాంగణం పారిశుధ్యం చక్కగా ఉందని కితాబు ఇచ్చారు. హాస్టల్ నిర్వహణ పట్ల ఆయన పూర్తి స్థాయిలో సంతృప్తి వ్యక్తం చేశారు. మెనూ చక్కగా అమలు చేయడం పట్ల వసతి గృహసంక్షేమ అధికారిణి ఏ.అరుణను ఆయన ప్రశంసించారు. ఈనెల 18వ తేదీ నుంచి పదో తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నాయని, ఆదిలో ఫలితాలు 100శాతం సాధించాలన్నారు. అలాగే జిల్లాలోని అన్ని వసతి గృహ సంక్షేమాధికారులు మిగిలి ఉన్న కొద్ది రోజులు సద్వినియోగం చేసుకుని 100శాతం ఫలితాలు సాధించి జిల్లా పేరు నిలబెట్టారని కోరారు. ఈనెల నాల్గో తేదీ సోమవారం మధ్యాహ్నం 3గంటలకు నెల్లూరులోని బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి వారి కార్యాలయంలో జిల్లాలోని సహాయ సంక్షేమ శాఖ జిల్లా అధికారి వారి కార్యాలయంలో జిల్లాలోని సహాయ సంక్షేమ శాఖ అధికారులతో సమావేశం జరుగుతుందని ఈ సమావేశానికి అందరూ తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన కోరారు. అలాగే ఐదో తేదీ మంగళవారం ఉదయం 10గంటలకు నెల్లూరులోని బీసీ స్టడీ సర్కిల్‌లో సహాయ సంక్షేమ అధికారులు, వసతి గృహాల సంక్షేమ అధికారులతో సంయుక్తంగా సమీక్ష సమావేశం జరుగుతుందని ఈ సమావేశానికి అందరూ ఏఎఫ్‌డబ్ల్యూఓలు, హెచ్‌డబ్ల్యూఓలు తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన సూచించారు.

## నియోజకవర్గంలో పర్యటించిన టిడిపి అభ్యర్ధి కాకర్ల సురేష్

ఉదయగిరి,మార్చి2,ప్రభాతవార్త మండలకేంద్రమైన ఉదయగిరిలో టిడిపి పార్టీ శాసనసభ్య అభ్యర్ధి కాకర్ల సురేష్ ప్రభాతవార్తతో ప్రత్యేకంగా మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గంలో 8మండలాలకు సంబంధించి ప్రతి గ్రామం యొక్క స్థితిగతులు తమకి తెలుసని,తాను ప్రజలకు కచ్చితమైన అభివృద్ధిని చేయడానికే వచ్చానని, తనకు ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశం ఉంది కాబట్టే గత రెండు సంవత్సరాలుగా గ్రామాల్లో తిరుగుతూ ప్రతిఇంటిని కలవడం జరిగిందని తెలిపారు.రానున్నరోజుల్లో మహిళల అభివృద్ధికి ముఖ్యంగా ఉదయగిరి నియోజకవర్గం నుండి యువత వలసలు లేకుండా చేయడమే తన ప్రనధాన లక్ష్యమని ఆయన తెలిపారు.ఎవరు ఎన్ని విమర్శలు చేసినా పట్టించుకోనని తాను పుట్టిన గడ్డఅయిన ఉదయగిరి నియోజకవర్గం కోరకు కృషి చేయాలనే తప్ప తనకు మరో ఉద్దేశం లేదని తెలిపారు.తాను కూడా ఒక పేదింటి బిడ్డనేనని,పేదల కష్టసుఖాలు తనకు బాగా తెలుసునని అన్నారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులను,కార్యకర్తలను,అభిమానులను,జనసేన పార్టీ నాయకులను కలుపుకుని ముందుకు వెళ్తామని,ఉదయగిరి కోటమీద తెలుగుదేశం పార్టీ జెండాను రాబోయే ఎన్నికల్లో ఎగరవేయబోతున్నామని తెలిపారు.ఉదయగిరి కోటను పర్యాటక కేంద్రంగా తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో తీర్చిదిద్దే బాధ్యతను తీసుకుంటానని,ఉద్యోగాలు సృష్టించి యువతకు ఉపాది అవకాశాలు కల్పిస్తామని,అంతే కాకుండా యువకుల నైపుణ్యాన్ని బట్టి వారికి ఉపాది కల్పించే విధంగా కంపెనీలు ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు.తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే అధినేత చంద్రబాబునాయుడితో కలిసి ఉదయగిరి నియోజకవర్గ అభివృద్ధి తనముందున్న లక్ష్యమని ఆయన తెలిపారు.ఇప్పటికే గ్రామస్థాయిలో ఏర్పాటు చేసిన పలు రకాల సేవా కార్యక్రమాల ద్వారా తాను ఈ రెండు సంవత్సరాల్లో ప్రజలకు దగ్గరైయ్యానని,మరింత చేరువయ్యే విధంగా ప్రతి గ్రామంలో సమావేశాలు నిర్వహించి ప్రజల సమస్యలు ప్రత్యక్షంగా తెలుసుకుంటానని,ఉదయగిరి నియోజకవర్గ ప్రజలు తనను ఆశీర్వదించి రాబోయే ఎన్నికల్లో గెలిపించాలని కోరారు.

## శ్రీకామాక్షిదేవి సమేత తారకేశ్వరస్వామిని దర్శించుకున్న వేమిరెడ్డి



**విడవలూరు ఫిబ్రవరి 3 ప్రభాతవార్త** విడవలూరు మండలం ముదివర్తి గ్రామంలో వెలసియున్న శ్రీకామాక్షిదేవి సమేత తారకేశ్వరస్వామి వారిని ఆదివారం రాజ్యసభసభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి దర్శించు కున్నారు. గ్రామస్తులు,నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. గ్రామస్దులు కామాక్షిదేవి అమ్మవారి ఆలయాన్ని పునఃనిర్మాణం చేసి ఆదివారం కుంభాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయాన్ని చేరుకున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కి వేదపండితులు అర్చకు లు,మంగళవాయిద్యాలనడుమ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం పివిఆర్ తారకేశ్వరస్వామి, కామాక్షి అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి తీర్ద ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కాటంరెడ్డి రవీంద్రరెడ్డి, ఆలయ పునఃనిర్మాణ దాత మల్లికార్జునరెడ్డి, మండల కో ఆప్షన్ మెంబర్ రఫీ,ఉప సర్పంచ్ శరత్, ఇతర ముఖ్యనాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కావలి శివాలయంలో వైభవంగా జరిగిన ధ్వజారోహణ



**కావలి, మార్చి 3 ప్రభాతవార్త** కావలి పట్టణంలో వేంచేసి వున్న శ్రీ దుర్గాభ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి(కావలి శివాలయం) ఆలయంలో కుంభమాస తిరునాళ్ళ సందర్భంగా ఆదివారం రాత్రి ధ్వజారోహణ(కొడిగుడ్డ) కార్యక్రమం వైభవంగా జరిగింది. ఆలయ అనువంశిక అర్చకులు ఎ.ఆర్.శశిధర్‌గురుకుల్ ధ్వజారోహణ విశేష పూజల్ని వైభవంగా నిర్వహించారు. ఉదయం వాస్తు హోమం, వాస్తు బలి విశేష అభిషేకార్చనలు జరిగాయి. రాత్రి శేష సేవ గ్రామోత్సవం కనులవిందుగా సాగింది. భక్తుల సౌకర్యార్ధం అపర ఘంటసాల సూరిశెట్టి రామచంద్రరావు గానగంధర్వ ఆర్కెస్ట్రా వారిచే సినీ భక్త గానామృతం భక్తుల్ని ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమాలలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కసవరాజు వెంకట మల్లికార్జున కృష్ణమోహన్ దంపతులు, భక్తులు పాల్గొన్నారు.

## యువ మహిళా రక్తదాన ప్రేరేపకులకు సత్కారం



కావలి, మార్చి 3 ప్రభాతవార్త సేవియర్స్, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలు జరిగాయి. కావలి రెడ్‌క్రాస్‌లో యువ మహిళా రక్తదాతలు, మోటివేటర్లను ఘనంగా సత్కరించారు. మహిళల కొరకు ప్రత్యేకంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సేవియర్స్ మహిళా విభాగం సభ్యులు సౌందర్య దీపిక మాట్లాడుతూ ఈ నెల 2వ తేది నుంచి 8వ తేది వరకు మహిళా దినోత్సవ వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగా మహిళా సాధికారికత, మహిళలకు సంబంధించిన వివిధ అంశాలపై అవగాహన సదస్సులు, పాఠశాలలో వ్యాసరచన పోటీలు,రక్తదాన శిబిరాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమాలకు సహకరిస్తున్న రెడ్‌క్రాస్ బాధ్యులకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవియర్స్ సభ్యులు దివ్య, శ్రావ్య, నవ్య, స్రవంతి, పూజిత, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నివాసంలో సియం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



**కావలి, మార్చి 3 ప్రభాతవార్త** కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి నివాసంలో లబ్దిదారులకు సియం రిలీఫ్ ఫండ్ చెక్కుల్ని ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి అందజేశారు. లబ్దిదారులు లేటి విజయలక్ష్మికి 65 వేలు, కరేటి సునీతకు 10 లక్షలు, కప్పల నవీన్‌కుమార్‌కు 80 వేల రూపాయల చెక్కుల్ని అందజేశారు. మొత్తం 11 లక్షల 45 వేల రూపాయల చెక్కుల్ని అందజేయడం జరిగిందని ఆదివారం ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి తెలిపారు. జగనన్న పరిపాలన, సంక్షేమం అందరి ఆమోదం పొందిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆప్కాబ్ చైర్మన్ కొండూరు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి 5లక్షలు అందజేసిన ఎమ్మెల్యే



**మర్రిపాడు, మార్చి3,ప్రభాతవార్త :** మండలంలోని నందవరం లోని శ్రీ విశాలాక్షి సమేత శ్రీవిశ్వేశ్వరస్వామి దేవాలయ అభివృద్ధి పనులకు ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి తమ సొంత నిధులు 5లక్షల రూపాయలను అందజేశారు. ఆదివారం బ్రాహ్మణపల్లిలోని మేకపాటి నివాసంలో నందవరం వైసిపి నాయకులకు 5లక్షల రూపాయల చెక్కును అందజేశారు. ఇటీవలే శ్రీ విశాలాక్షి విశ్వేశ్వరస్వామి దేవాలయంలో జరిగిన విగ్రహ ప్రతిష్ట , నవగ్రహ సహిత, జీవధ్వజ, కుంభాభిషేక, నాగప్రనతిష్ట కార్యక్రమాలకు ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి తన తండ్రి నెల్లూరు పార్లమెంట్ మాజీ సభ్యులు మేకపాటి రాజమోహన్‌రెడ్డితో కలసి హాజరైన విషయం విదితమే. ఆసమయంలో గ్రామస్తులు తమ దృష్టికి తెచ్చిన ఆలయ అభివృద్ధి పనుల కోసం సొంత నిధులను అందజేస్తామని తెలిపిన ఎమ్మెల్యే ఆమేరకు ఆదివారం గ్రామ ప్రజా ప్రతినిధులు, వైసిపి నాయకులకు అందజేశారు. తాము కోరిన వెంటనే ఆలయ అభివృద్ధికి సహకరించిన ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా డాక్టర్ కిషోర్‌రత్నం పాఠశాలల వార్షికోత్సవ వేడుకలు



**నెల్లూ రు,మార్చి3 ప్రభాతవార్త-విద్య** నగరంలోని స్థానిక సరస్వతి నగర్‌లోని డాక్టర్ కిషోర్స్‌రత్నం కిడ్స్,రేస్ ఇంటర్నేషనల్ పాఠశాలల కల్చరల్ కాడెన్స్ వార్షికోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ కృష్ణకిషోర్ ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. తమ విద్యాసంస లు మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యా వ్యవస్థలో వసు న్న మార్పులను అర్ధంచేసుకుని అందుకు తగిన విధంగా సాంకేతికతను అభివృద్ధి చేస్తూ విద్యార్ధులకు శిక్షణ ఇవ్వటం జరుగుతుందన్నారు. అన్నీ ఫలితాలో తమ విద్యార్ధులు ముందు వరుసలో ఉండటమే ఇందుకు ప్రత్యక్ష నిదర్శనమన్నారు. అనంతరం విద్యార్ధులు బ్రెజిల్,చైనా, అరేబియా, వియాత్నం అమెరికాలతోపాటూ మనదేశంలోని సాంప్రదా య నృత్యాలను ప్రదర్శించారు. అలాగే వివిధ వేషధారణలతో చిన్నారులు చేసిన విన్యాసాలు అందరిని విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల జిఎం రామూర్తి నాయుడు, ప్రిన్సిపాల్ జాస్మిన్, నాగేంద్ర, మేనేజర్ అజయ్‌సింగ్, విద్యార్ధుల తల్లిదండ్రులు